MILLET NETWORK OF INDIA

**మిల్లెట్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా** **డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ**

101, కిషన్ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.5, బేగంపేట్, హైదరాబాద్ – 500 016, ఎ.పి, ఇండియా
ఫోన్ నెం.:+91-40-27764577,27764744 ఫ్యాక్స్ నెం:+91-40-27764722

ప్రాజెక్టు: పస్తాపూర్, జహీరాబాద్ – 502 220, మెదక్ జిల్లా, ఎ.పి, ఇండియా
ఫోన్ నెం.:+91-8451-282271/ 282785, ఫ్యాక్స్ నెం:+91-8451-281725

ఈమెయిల్: hyd2_ddsppvr1@sancharnet.in, ddshyderabad@gmail.com, milletindia@gmail.com,
వెబ్‌సైట్: www.ddsindia.com, www.milletindia.org

## పత్రికా ప్రకటన

మే 22, 2010

ప్రపంచమంతా అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం జరుపుకుంటున్న రోజున – వ్యవసాయ జీవవైవిధ్యంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే తలమానికంగా నిలిచింది. భారతదేశపు వ్యవసాయ జీవవైవిధ్య వారసత్వ ప్రదేశాల (బి.హెచ్.ఎస్) కు తామే ప్రతినిధులమని సగర్వంగా చాటుకుంటున్న మెదక్ జిల్లా ప్రజాసమూహాల సముదాయాల ద్వారా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ జీవవైవిధ్యంలో దేశానికే నాయకత్వం వహిస్తోంది. దేశంలో మరెక్కడా, మరెవ్వరూ ఇలా ప్రకటించుకోలేదు. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డి.డి.యస్) నాయకత్వంలోని మెదక్ జిల్లా జహీరాబాద్ ప్రాంతానికి చెందిన ఈ ప్రజా సమూహాలు తరతరాలుగా తాము భాగస్వాములుగా ఉన్న అద్భుతమైన జీవవైవిధ్య పరిరక్షణ ప్రక్రియకు ప్రభుత్వ గుర్తింపు కోసం డిమాండ్ చేస్తున్నాయి.

బి.హెచ్.ఎస్ డిక్లరేషన్‌లో ప్రముఖ పాత్ర ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఈ డిమాండ్‌కు చాలా సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర ప్రభుత్వంతో వారి విధానాలకు సంబంధించిన లాంచనాలు పూర్తయితే కొద్ది నెలలలోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడవచ్చు.

డెక్కన్ ఆంధ్రకు చెందిన రైతులు, మహిళా రైతులు తమ పంట పొలాలు, ఆహార అలవాట్లలలో జీవవైవిధ్య పరిరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న ప్రయత్నాలకు బి.హెచ్.ఎస్ డిక్లరేషన్ ఇచ్చిన గుర్తింపు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ అద్భుతమైన విధానం కొనసాగింపునకు అవరోధం కల్పించే ఎటువంటి కార్యకలాపాలనైనా బి.హెచ్.ఎస్. అడ్డుకుంటుంది. వ్యవసాయ జీవవైవిధ్య సాగు విధానాలకు విరుద్ధమైన విధ్వంసకర పారిశ్రామికీకరణను లేదా వ్యవసాయ సంబంధమైన జోక్యాలను బి.హెచ్.ఎస్ నిరోధిస్తుంది. భవిష్యత్తులో విధాన నిర్ణయాలు, బి.హెస్.ఎస్. నిర్వహణలో ఈ ప్రజా సమూహాలు నిర్వహించగల పాత్రకు కూడా డిక్లరేషన్ గుర్తింపు నిచ్చింది.

అభివృద్ధి ప్రక్రియ అమలులో నిర్లక్ష్య పూరిత పర్యావరణ వినాశనం నుంచి వృక్ష సంపదను, పంటలను సంరక్షించుకునే అంతర్జాతీయ వ్యూహంలో జీవవైవిధ్యం అత్యంత ప్రధానమైనది. జహీరాబాద్‌లోని డి.డి.యస్ గ్రూపుల వంటి ప్రజాసమూహాలు తమ వ్యవసాయ పద్ధతుల ద్వారా పర్యావరణాన్ని సమతూకంగా నిలుపుకోవడమే మాత్రమే కాకుండా, మనకు సురక్షితమైన ఆహారాన్ని, పోషకాలను వాతావరణ భద్రతను అందిస్తున్నాయి. వ్యవసాయ రంగంలో వారు అందిస్తున్న సేవ మన దేశ

సరిహద్దుల రక్షణలో సైనిక దళాలు అందిస్తున్న సేవకు ఎంతమాత్రము తక్కువ కాదు. ఈ ఇద్దరు కూడా గొప్ప ప్రమాదం నుంచి మన ప్రాణాలకు, మన పర్యావరణానికి భద్రత కల్పిస్తున్నారు.

జీవవైవిధ్యం మూడు రకాలు: అటవీ వైవిధ్యం, జంతు వైవిధ్యం, సముద్ర సంబంధమైన మరియు వ్యవసాయ జీవవైవిధ్యం. అటవీ, జంతు, సముద్ర వైవిధ్యాలు ప్రకృతి జనితాలు కాగా, వ్యవసాయ జీవవైవిధ్యాన్ని మాత్రం పెంచి పోషించేది మానవులే. ఈ సందర్భంలో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ, దాని నాయకత్వంలో ప్రజా సమూహాల భాగస్వామ్య కృషి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలందుకుంది.

భారతదేశంలో ఎక్కువ భాగం వ్యవసాయం ఏకపంటతో కూడుకున్నది, అది కూడా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంతో జరిగేది. అయితే జహీరాబాద్ ప్రాంత రైతులు ఎక్కువగా చాలా చిన్న రైతులు, దళితులు, మహిళలు ఈ ప్రమాదకర ధోరణికి దూరంగా ఉన్నారు. వారు ఎకరానికి ఆరు పంటల నుంచి ఊహకందని విధంగా 25 పంటల వరకు పండిస్తున్నారు. వేలాదిమంది మహిళలు 15 – 80 మధ్య వివిధ రకాల విత్తనాలను తమ వ్యక్తిగత, సాంప్రదాయక విత్తన బ్యాంకులలో పొదుపు చేసి ఉపయోగిస్తున్నారు. వైవిధ్య పరి రక్షణ, విశిష్ట రీతిలో దాని వినియోగానికి వారు సజీవ నిదర్శనాలుగా నిలిచారు.

ఈ ప్రజాసమూహాల వ్యవసాయ జీవవైవిధ్యం ప్రధానంగా చిరు ధాన్యాల ఆధారిత పంటల విధానంతో సమ్మిళితమై ఉంది. పలురకాల చిరుధాన్యాలతో కూడిన వారి పంటలలో జొన్న, సజ్జ, కొర్ర, సామ, వరగు, కోడిసామ, పప్పు ధాన్యాలలో – కందులు, పెసలు, మినుము, శనగ, నూనె గింజలలో – నువ్వులు, గడ్డినువ్వులు, గోంగూర లేదా పుండి మొదలైనవి ప్రధానమైనవి. వీటితో పాటు వారి వ్యవసాయ విధానం వందలాది రకాల సాగు రహిత ఆహార ఉత్పత్తులను, అత్యధిక పోషకాలు కల్గిన ఆకు కూరలను అందిస్తోంది. నాటే పని లేకుండానే వీటన్నంటిని వారు స్వయంగా ఉత్పత్తి చేస్తున్నారు. వారి పొలాలలో ఆశ్చర్యం కల్గించే ఈ వైవిధ్యం, తమ సాగు విధానం ద్వారా వారు అందిస్తున్న బహుళ భద్రతలు (ఆహార భద్రత, పశుగ్రాసం భద్రత, ఆరోగ్య భద్రత, పోషకాల భద్రత, జీవనోపాది భద్రత, పర్యావరణ భద్రత) చిరుధాన్యాల ఆవశ్యకతను ప్రాముఖ్యతను పెంచాయి. చిరుధాన్యాలు కేవలం పంటల వ్యవస్థ మాత్రమే కాక సమగ్రమైన వ్యవసాయ వ్యవస్థ అనే భావనను రేకెత్తించాయి.

దేశంలోని కొన్ని క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు ఉన్న ప్రాంతంలో జీవిస్తూ, పని చేస్తూ ఈ భావనను పుట్టించి వ్యాపింపచేసిన చిన్న, సన్నకారు రైతులు, ప్రధానంగా దళితులు, మహిళల నుంచి మన దృష్టి దాటిపోయే అవకాశం లేదు. మన ఆహారం, వ్యవసాయ రంగాల భవిష్యత్తు హై టెక్నాలజీ పైన ఖర్చుతో కూడుకున్న వ్యవసాయ శాస్త్రం పైన ఆధారపడవలసిన అవసరం లేదని వారు రుజువు చేస్తున్నారు. ప్రకృతి పై లోతైన అవగాహన, దాని జీవవైవిధ్యం మన మెట్ట ప్రాంత రైతులకు వారసత్వ సంపదగా నిలిచాయి.

డి.డి.యస్ నెలకొల్పి, కన్వీనర్ వ్యవహరిస్తున్న జాతీయ వ్యవస్థ – మిల్లెట్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా (మిని) చిరుధాన్యాల ప్రాముఖ్యత భావనను సంరక్షిస్తూ, దీనికి విస్తృత ప్రచారం, ప్రాచుర్యం కల్పిస్తోంది. 145 సంస్థలు, వ్యక్తులు, రైతు బృందాలు, శాస్త్రవేత్తలు, పోషకాహారవేత్తలు, అట్టడుగు స్థాయి కార్యకర్తలు, పర్యావరణ వేత్తల చురుకైన భాగస్వామ్యంతో దేశంలోని 17 రాష్ట్రాలలో "మిని" కార్యకలాపాలు సాగిస్తోంది. ఒకదానితో ఒకటి చిక్కుముడిగా ఉన్న ఆహారం, వ్యవసాయ సమస్యల పరిష్కారమే స్పష్టమైన లక్ష్యంగా 'మిని' పని చేస్తోంది. 'మిని' ప్రస్తుతం ఈ చిరు ధాన్యాల ప్రాముఖ్యతా భావన వెనక ఉన్న ఆలోచన, పరిజ్ఞానానికి గుర్తింపు, ధృవీకరణ కోసం దేశవ్యాప్త విస్తృత ప్రచార కార్యక్రమంలో నిమగ్నమై ఉంది. చిరుధాన్యాల పంటలను వేరు వేరు నూనెగింజలు, పప్పు ధాన్యాలు మొదలైన ఇతర పంటలతో కలిపి పండించడం వల్ల ఎక్కువ నీరు, రసాయనాల అవసరాలు లేకపోవడమే కాకుండా, డి.డి.యస్ ప్రజా సమూహాల వ్యవసాయ విధానం వాతావరణ మార్పు

దుష్ఫలితాలను కూడా తట్టుకుని నిలబడుతోంది. ఆ విధంగా వారి వ్యవసాయం వాతావరణ మార్పుగా పిలవబడుతున్న కొత్తశకం సంక్షోభానికి కొత్తశకం సమాధానంగా నిలుస్తుంది.

చిరుధాన్యాల ప్రాముఖ్యతను తరచుగా ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి, ఇతర పార్లమెంటేరియన్ల దృష్టికి ప్రముఖంగా తీసుకువెలుతుండడం కూడా "మిని" ప్రయత్నాలలో ఒక భాగం. తన ప్రచారానికి వేలాదిమంది భారత పార్లమెంటు సభ్యుల, రాష్ట్ర శాసన సభ్యుల, శాస్త్రవేత్తల, పోషకాహార నిపుణల, రైతుల, వినియోగదారుల, పర్యావరణ వేత్తల, ధృవీకరణను మద్ధతును కూడగొట్టుకోవడంలో 'మిని' సఫలీకృతమైంది. పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ముందు జాతీయ ఆహార భద్రతా చట్టంలో చిరుధాన్యాలను చేర్చాలని 'మిని' ప్రతిపాదించింది. 'మిని' ఇప్పుడు దక్షిణ భారతదేశంతో పాటు ఒరిస్సా, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోను, ఈశాన్య రాష్ట్రాలలోను శాఖలు కల్గి ఉంది. 'మిని' సభ్యులు తరచుగా దేశమంతా పర్యటిస్తూ, రాష్ట్ర, ప్రాంతీయ, స్థానిక సమావేశాలు నిర్వహించడం ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు చిరుధాన్యాల ప్రాముఖ్యతను ప్రచారం చేస్తున్నారు.

2010, అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం రోజున డి.డి.యస్ మహిళా సంఘాలు మిల్లెట్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా సభ్యులతో కలిసి – చిరుధాన్యాలకు మద్ధతు ప్రచారంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిస్తున్నాయి. పిల్లలకు, పెద్దలకు, రైతులకు, వినియోగదారులకు, రచయితలకు, పాఠకులకు, ప్రభుత్వానికి, పౌర సమాజానికి ఈ పిలుపు చేరాలి. మన భవిష్యత్తుకు మనమే భద్రతను చేకూర్చుకునే దిశగా ముందుచూపుతో ముందడుగు వేయాలని వీరు పిలుపునిస్తున్నారు. చిరుధాన్యాలను మన దైనందిన జీవనంలోకి చేర్చుకోవడం ద్వారా ఆహారం పోషకాలు, ఆరోగ్యం, పర్యావరణ, వాతావరణ భద్రతలకు సంబంధించి మన లక్ష్యాలను సాధించుకోవడమే కాకుండా, తరతరాలకు చిరుధాన్యాల భద్రతను అందిస్తున్న అసంఖ్యాకులైన రైతుల యత్నాలకు చేయూతనందించిన వారమవుతాము.

ప్రపంచవ్యాప్తంగా కూడా, చిరుధాన్యాల భవిష్యత్తును భద్రపరుచుకోవడానికి ఈ సమష్టి కృషి అవసరం. ఈ ప్రయత్నం ద్వారా దేశ భవిష్యత్తును, ప్రపంచ భవిష్యత్తును కూడా పదిలపరుచుకోగలుగుతాము. దీనితో పాటు మన వ్యవసాయ క్షేత్రాలలో జీవవైవిధ్యం సజీవంగా ఉంటుంది. మన జీవితాలకూ మంచి ఆహారం అందుబాటులో ఉంటుంది.




పి.వి. సతీష్
డైరక్టర్, డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ
కన్వీనర్, మిల్లెట్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా